VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
+91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 4 సంచిక: 64, పేజీలు - 08
మంగళవారం, జులై 2, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఈ నెల 6న హైదరాబాద్‌లో కలుద్దాం

**– రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి త్వరలోనే భేటీ కానున్నారు. జులై ఆరో తేదీన ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య భేటీ జరగనుంది.

6లో

## కేసీఆర్‌పై రేవంత్ మరో అస్త్రం

**– అసెంబ్లీలో చిత్తుచేసేలా వ్యూహం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో త్వరలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని గులాబీ నేతలు చెబుతున్నారు. ఈ సమావేశాల్లో రేవంత్ సర్కార్‌కు కేసీఆర్ చుక్కలు చూపిస్తారని ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని, అసెంబ్లీలో ఈ అంశంపై కేసీఆర్ తన వాగ్ధాటితో రేవంత్ సర్కార్‌ను ఎండగతారని గులాబీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.

### రేవంత్ ప్రతివ్యూహం..

కేసీఆర్ వ్యూహానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించేలా ప్రోగ్రెస్ రిపోర్టు తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన హామీలు, పెండింగ్ హామీల అమలు కోసం జరుగుతున్న కసరత్తు గురించి అసెంబ్లీ వేదికగానే వివరించి కేసీఆర్‌కు షాక్ ఇవ్వాలని సీఎం భావిస్తున్నారు.

### గత ప్రభుత్వ వైఫ్యాలనూ ఎండగట్టేలా..

ఇక తెలంగాణలో పదేళ్ల

6లో

## దద్దరిల్లిన లోక్‌సభ

- లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం
- ప్రధాని మోదీ, బీజేపీలపై ప్రతిపక్ష నేత విమర్శలు
- హిందువులంటే ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్లు మాత్రమే కాదు
- హిందువులను కించపరిచారని మోదీ అభ్యంతరం
- హిందూమత ప్రస్తావనతో మోదీ అసహనం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడిన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై విరుచుకుపడ్డారు. 'హిందువులంటే ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్లే కాదని సభలో ఉన్నవారు, బయట ఉన్నవారు అంతా హిందువులేనని, ఒక్క మోదీయే కాదు' అని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నందుకు తాను సంతోషంగా ఉన్నానని, గర్వపడుతున్నానని అన్నారు. కొందరికి ఒక చిహ్నం అంటే భయమని, అదే అభయహస్తం కాంగ్రెస్ గుర్తుని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తోందని, దీనిని

6లో

## ఏపీలో సామాజిక పింఛన్ల పంపిణీ ప్రారంభం

**– లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన సీఎం చంద్రబాబు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం–జనసేన–బీజేపీ ఆధ్వర్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) ప్రభుత్వం ఏపీలో అధికారాన్ని చేజిక్కించుకుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోటుపాట్లను సరిచేస్తున్నారు. తాజాగా పింఛను రూ.వెయ్యి పెంచడంతోపాటు రూ.4వేలకు తోడు మూడు నెలల ఎరియర్స్ రూ.3వేలు కలిపి రూ.7వేలు అందించారు. రాజధాని పరిధిలోని పెనుమాక గ్రామంలో లబ్ధిదారుల నివాసానికి వెళ్లి చంద్రబాబు స్వయంగా పింఛను అందించారు. ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లు అందజేశారు. వారితో మాట్లాడి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. ఆ డబ్బులను వారు ఎలా ఉపయోగిస్తున్నారో అడిగారు. వారితో సుమారు

6లో

## కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు

**– విద్యుత్ కమిషన్‌పై వేసిన పిటిషన్ కొట్టేసిన న్యాయస్థానం**

- విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు
- విచారణకు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటుచేసిన ప్రభుత్వం
- కమిషన్‌ను రద్దుచేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్ పిటిషన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విద్యుత్ కమిషన్‌ను రద్దుచేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో ప్రభుత్వ వాదనలను ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటులో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం వీటిపై విచారణకు జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై గత శుక్రవారం విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. తాజాగా, సోమవారం నాడు తీర్పును వెలువరించిన ధర్మాసనం కేసీఆర్ పిటిషన్‌ను కొట్టివేసింది. కేసీఆర్ తరఫున హాజరైన సీనియర్ లాయర్ ఆదిత్య సోంధి రాజకీయ కక్ష సాధింపుతోనే కమిషన్‌ను ఏర్పాటు చేశారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్లలో ఎటువంటి అక్రమాలు జరగలేదని సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కమిషన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వ తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఓ పద్ధతి ప్రకారమే విచారణ జరుగుతోందని,

6లో

## మంత్రిగా జీతం తీసుకోవడానికి మనస్కరించలేదు

- కాకినాడ జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- పంచాయతీరాజ్ శాఖలో ఖజానా ఖాళీగా ఉందన్న మంత్రి
- అందుకే ఈ నాలుగైదు రోజుల జీతం వదులుకున్నట్లు వెల్లడి
- గెలిపించిన ప్రజలకు పింఛన్లు ఇచ్చి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్న పవన్



**పిఠాపురం (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఊరేగింపులు జరుపుకోవడం తనకు ఇష్టం ఉండదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు పింఛన్లు ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేసుకోవడానికే నేడు నియోజకవర్గానికి వచ్చినట్లు తెలిపారు. ఈమేరకు పిఠాపురం నియోజకవర్గం కాకినాడ జిల్లా గొల్లప్రోలులో సోమవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశాక సభను ఉద్దేశించి ప్రసంగించారు. పిఠాపురం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు.

ప్రభుత్వంలో తాను కీలక శాఖలు తీసుకున్నానని, వాటి అధ్యయనానికి, అర్థం చేసుకోవడానికి కొంత సమయం పడుతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. మాటలు తక్కువ చెప్పి ఎక్కువ పని చేయాలన్నది తన అభిమతమని వివరించారు. పంచాయతీరాజ్ మంత్రిగా జీతం తీసుకుని పనిచేయాలని అనుకున్నా.. కానీ శాఖలో నిధులు లేవని పవన్ కల్యాణ్ చెప్పారు. అందుకే గత నెలకు సంబంధించిన నాలుగైదు రోజుల జీతానికి సంబంధించిన ఫైల్ పై సంతకం పెట్టడానికి మనస్కరించలేదని వివరించారు. తనకు జీతం ఏమీ వద్దని అధికారులకు చెప్పానన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ

6లో

## కవితకు బిగ్ షాక్

**– 2 కేసుల్లో బెయిల్ నిరాకరణ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయి తీహార్ జైలులో జ్యుడీషియల్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మళ్లీ నిరాశే ఎదురైంది. అయితే ఈ కేసులో సుమారు 100 రోజులకుపైగానే జైలులో ఉంటున్న కవితకు బెయిల్ రావటం కష్టంగా మారింది. ఇప్పటికే

6లో

## బీఆర్ఎస్ ఆఫీస్ కూల్చేయండి

**– మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ఆదేశాలు**




**నల్గొండ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై రేవంత్ రెడ్డి సర్కార్ కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్గొండ డీసీసీబీ ఛైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును కూల్చివేయాలంటూ అధికారులను మంత్రి కోమటిరెడ్డి

6లో

## గవర్నర్‌తో రేవంత్ భేటీ

**– మంత్రివర్గ విస్తరణపై చర్చ.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ లెక్కలు వేగంగా మారుతున్నాయి. పాలనా పరంగా సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎన్నికల కాలం ముగియటంతో పూర్తిగా పాలన పైన ఫోకస్ చేసారు. ఈ నెలలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మంత్రివర్గ విస్తరణ పైన చర్చ జరుగుతోంది. ఈ సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి రాజ్ భవన్‌లో గవర్నర్

6లో

## కాబినెట్ విస్తరణ.. శాఖల్లో మార్పు

**– కేబినెట్ విస్తరణపై మంత్రి రాజనర్సింహా కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గత కొద్ది రోజులుగా కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ నడుస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లగా అధిష్ఠానంతో నామినేటెడ్ పోస్టులు, టీపీసీసీ కొత్త అధ్యక్షుడి నియామకంతో పాటు మంత్రివర్గ విస్తరణపైనే ప్రధానంగా చర్చించారని వార్తలు కూడా వచ్చాయి. ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన ఈ విషయంపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం రోజున మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్‌లో మంత్రి రాజనర్సింహా ఇంట్రెస్టింగ్ విషయాలు

6లో

## తెలంగాణలో మరో 8 మంది ఐపీఎస్‌లు బదిలీ

**– సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఉన్నతాధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదివరకే పలుమార్లు భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీ జరిగింది. తాజాగా రాష్ట్రంలో 8 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్ ను నియమించారు. ముగ్గురు ఐపీఎస్ లను ఓఎస్డీలుగా నియమించగా, కొందరు ఐపీఎస్ లను ఏఎస్పీలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది.

**అధికారుల బదిలీ స్థానాలు..**

- కొత్తగూడెం ఓఎస్డీగా పారితోష్ పంకజ్
- గవర్నర్ ఓఎస్డీ (అడిషనల్ ఎస్పీ)గా సిరిసెట్టి సంకీర్త్
- ములుగు ఓఎస్డీగా మహేష్ బాబాసాహెబ్
- హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్
- భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్ శంఖావర్
- భైంసా ఏఎస్పీగా అవినాష్ కుమార్ నియామకం
- వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డి
- ఏటూరు నాగారం ఏఎస్పీగా శివం ఉపాధ్యాయ

# పదవి విరమణ పొందిన ఫారెస్ట్ ఆఫీసర్ రఫీయుద్దీన్

**- కొత్త రకం మొక్కలను సేకరించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరు**

**- అరుదైన మొక్కలు పెంచడం ఆయన నైజం - అడవిలో ఉన్న మొక్కలతో అనేక రకమైన ఆరోగ్య ప్రయోజనాలు**





**మన్ననూరు (ప్రశ్న న్యూస్)** ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా ఎండి రఫీయుద్దీన్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు తోటి ఉద్యోగులు అధికారులు వీడ్కోలు పలికారు. గత 36 సంవత్సరాల లో అడవి శాఖ అభివృద్ధికి రఫీయుద్దీన్ ఎన్నో సేవలు అందించారని అడివిశాఖకు కావలసిన అన్ని రకాల మొక్కలు వివిధ రాష్ట్రాల నుంచి సేకరించి వాటిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇతర రాష్ట్రాల అడవులలో ఉన్న అరుదైన మొక్కలను సేకరించి ఎంత కష్టమైనా సరే తెలంగాణ రాష్ట్ర అడవి శాఖలో ఆ మొక్కలు ఏర్పాటు చేయుటకు ఆయన కృషి అంత ఇంత కాదని తోటి ఉద్యోగులు కొనియాడారు. ఈ సందర్భంగా రఫియుద్దీన్ మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రకృతి మాత అయిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో ఉంటూ ఆ చెట్లు ఇచ్చి ఆక్సిజన్ ను ప్రకృతి అందాలను చూసి వాటిని కాపాడడంలో ఉన్న తృప్తి మరి ఏ ఇతర శాఖలలో లేదన్నారు. మనిషి ఆరోగ్యానికి మొక్కలు ఎంతో తోడ్పడతాయని అవి అడివి ప్రాంతాలలో ఉండడం వల్ల గిరిజన వాసులు, తండా వాసులు వాటిని సేవించి వంద సంవత్సరాల వరకు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. అడవి లో స్వచ్ఛమైన గాలి ఉంటుందని దానిని తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మంచిదని అనారోగ్య సమస్యలు రావని తెలిపారు. అందుకోసమే మనము నివసిస్తున్న నగరాలలో కూడా ఇంటి పరిసర ప్రాంతాలలో ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలను పెంచుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గట్టు ఎస్సైకి సన్మానం చేసిన

# కొమ్ముల ప్రవీణ్ రాజ్

**- తీన్మార్ మల్లన్న టీం జోగులంబ గద్వాల జిల్లా కన్వీనర్**



గట్టు(ప్రశ్న న్యూస్)మండలానికి కొత్తగా వచ్చిన ఎస్సై కేటి మల్లేష్ గారిని కలసి స్వాగతం పలుకుతూ సన్మానం చేసి గట్టు మండలంలో శాంతి భద్రతను కాపాడాలని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా చూడాలని ఎస్ఐ గారికి కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం కన్వీనర్ తిరుమలేష్,టీం సభ్యులు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఇస్మాయిల్ గూడ సమస్యలు తీరుస్తాం

**- చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**




ఘట్కేసర్ (ప్రశ్న న్యూస్) పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ కాన్ గూడా లో స్థానిక కౌన్సిలర్ గొంగళ్ల మహేష్ తో కలిసి చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడా పలు సమస్యలు కాలినివాసులను అడిగి తెలుసుకున్నారు. అలాగే నవదుర్గ కాలనీ ఫేజ్ 1 లో పార్కులో నూతన చెట్లు, ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ ను కౌన్సిలర్ గొంగల్లా మహేష్ విజ్ఞప్తి మేరకు 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే తడి పొడి చెత్త లనువేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీకాంత్, గంగాధర్ ,భాస్కర్ రఘుపతి ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని

# పనులను త్వరగా తిన పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్)** రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్ లోగల శక్తి నగర్ లోని పార్క్ కమ్యూనిటీ హాల్ లను, అదేవిధంగా రామారావు నగర్ కాలనీ నుండి స్నేహపూరి కాలనీకి అనుసంధానంగా ఉన్న నాలా పనులను స్థానిక మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. అనంతరం మోతి నగర్ లోని వార్డు కార్యాలయంలో స్థానిక ప్రజలు కాలనీ అసోసియేషన్ల అధ్యక్షుల ఫిర్యాదులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శక్తి నగర్ లోని కమ్యూనిటీ హాల్ పార్కులను వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా స్నేహపురి కాలనీ నాలా పనుల్లో జాప్యం జరగడం ద్వారా రానున్న వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని, అదేవిధంగా డివిజన్లోని అధిక కాలనీలలో డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, తద్వారా దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దానిని నివారించడానికి ఎంటమోలజీ సిబ్బంది దోమల పిచికారి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ లో జరుగుతున్న పనులకు నిధులను జిల్లా మంత్రులను కలిసి తీసుక వస్తామని తెలిపారు. కాగా అధికారులు ఎలాంటి జాప్యం జరగకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రమేష్ , డి.ఈ శ్రీదేవి మరియు వివిధ శాఖల అధికారులు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ సిహెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగుల సత్యం ప్రధాన కార్యదర్శి తిరుపతి, మరియు కాలనీ అసోసియేషన్లు, అధ్యక్షులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోన లేకనే వేధింపులకు గురి చేయడం సిగ్గుచేటు

**కార్పొరేటర్ కొడే పోచయ్య**

బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ప్రభుత్వం మారితే వాతావరణం మారిందా.? తూర్పు పడమర కాలేదు కదా అలాంటప్పుడు చట్టాలు ఎలా మారుతాయి అని, అన్ని అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే నోటీసులు వచ్చి కూల్చి వేస్తామని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు కార్పొరేటర్ కొడే పోచయ్య. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ప్రజలకు మంచి చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం లోపల లీడర్ల కారణంగా కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందని కార్పొరేటర్ అన్నారు. వ్యాపారపరంగా నిక్కచ్చిగా నీతి నిజాయితీతో ఎంతోమందికి సాయి సహకారాలు అందించిన చరిత్ర తనకుందని, ఏనాడు తప్పు చేయాల్సిన ఆలోచనఆలోచన తనకు రాలేదని అన్నారు. కార్పొరేటర్ గా కోడపోచయ్య అంటే ఏంటో కేవలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రమే కాదు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా తెలుసని, కానీ స్థానికంగా ఉన్న కొందరు కాంగ్రెస్ లీడర్లు ఆ పార్టీ అధిష్టానాన్ని తప్పుదోవ పట్టిస్తూ లోకల్ గా పార్టీ మారని వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది కరెక్ట్ పద్ధతి కాదని అన్నారు. రాజకీయంగా మచ్చలేనితనకు, వ్యాపారం పరంగా దెబ్బతీయాలని చూస్తున్నారని ఇందులో భాగంగానే రెవెన్యూ మున్సిపల్ అధికారులను పావులుగా వాడుకుంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని, వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించిన లొంగె ప్రసక్తే లేదని కొడే పోచయ్య అన్నారు.

## ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి

**కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్**



గట్టు(ప్రశ్న న్యూస్) బల్గేర గ్రామంలో ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న రంగన్న గారిపై తగిన చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా బల్గేర గ్రామంలో ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్న రంగన్న స్కూలుకు సరైన సమయానికి రావడం లేదు వచ్చిన స్కూల్ టైం లో బయట వ్యక్తులని లోపలికి పిలిపించుకొని టైంపాస్ చేస్తూ పిల్లలకు పాఠాలు చెప్పకుండా పిల్లలతో టీ అండ్ కాఫీలు తెప్పించుకొని పిల్లలతో తన వ్యక్తిగత పనులు కూడా చేయించుకుంటున్నందున ఇలాంటి వ్యక్తి స్కూల్లో ఉండడం ద్వారా పిల్లలకు విద్య మరియు క్రమశిక్షణ కోల్పోతున్నారన్నారు.

కాబట్టి ఈ ఉపాధ్యాయుడిపైన కఠినంగా చర్యలు తీసుకొని ఈ ఉపాధ్యాయుడిని ఎంఈఓ ఆఫీస్ లేదా డీఈఓ ఆఫీస్ కి అటాచ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని గట్టు మండల ఎంఈఓ గారికి ఫిర్యాదు చేశారు కొమ్ముల ప్రవీణ్ రాజ్.

## ప్రజావాణికి 65 ఫిర్యాదులు



గద్వాల(ప్రశ్న న్యూస్) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ అధికారులకు సూచించారు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (65) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రైతు ఆత్మహత్యాయత్నం



ఐజా(ప్రశ్న న్యూస్)గుడిదొడ్డి గ్రామానికి చెందిన రైతు పరశురాముడు తన భూమిని ఇతరులు కబ్జా చేశారని కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ ఛాంబర్లో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఐదు ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదన్నారు. అందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నాడు.

## మట్టి దిబ్బ కూలి మహిళ మృతి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మట్టి దిబ్బ కూలి మహిళా మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండలం బుజరంపేటలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం భుజరంపేట గ్రామానికి చెందిన సందీశ్యామల (35) భర్త, కొడుకుతో కలిసి గ్రామ శివారులోని నేరేడు చెరువులో మట్టి కోసం వెళ్లారు.

మట్టి తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మట్టి దిబ్బ కూలి శ్యామల మృతి చెందింది. గమనించిన భర్త కొడుకు మట్టి దెబ్బ కింద పడి ఉన్న శ్యామలను వెలికి తీసి చూసేసరికి ఊపిరాడక తలకు గాయాలయి చనిపోయి కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## అన్నోజిగూడ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఘట్కేసర్ (ప్రశ్న న్యూస్) పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగుడా శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సోమవారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజీ గూడ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోనీ ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద అంచనా వ్యయం 13 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణనికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ప్రధానోపాధ్యా యులు ఉమ్లు నాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ మేడ్చల్ సబ్ డివిజన్ ఏఈ వెంకట్ జవహర్,నాయకులు పోచారం మున్సిపల్ భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మగాడివైతే ఆ ఎమ్మెల్యేలతో రాజీనామా చేపియ్

## - మళ్లీ గెలిపిస్తే దమ్మున్నోడివే అన్న కేటీఆర్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్ తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. “2014 లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు.

### - మగాడివైతే రాజీనామా చేయించు - కేటీఆర్

రేవంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలే? ఎవరు పిచ్చి కుక్క? ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ ను కొట్టాలా? రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేపియ్. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్ గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్ లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలె. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది. 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు? మోదీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమి లో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది. ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే కాదు. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్ లకు కూడా ఎదురుదెబ్బ తగిలింది.

### - కుండ పగిలితే పగిలింది.. కానీ కుక్క బుద్ధి తెలిసింది - కేటీఆర్

420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు. వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు. జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉంది. జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారు. జగిత్యాలలో కార్యకర్తలందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నా. గాలికి కొట్టుకుపోయేటివి గడ్డిపోచలే. గడ్డపారాలు కొట్టుకుపోవు. ఇక్కడ ఎమ్మెల్యే గడ్డిపోచలాంటి వ్యక్తి. కవితక్క సహా మీరందరూ కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయ్యిండు. కానీ దొంగలల్లా కలిసి పోయిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుకుల కోసం పోయిండు. కుండ పగిలితే పగిలింది. కానీ కుక్క బుద్ది తెలిసిందన్నట్లుగా మీ ఎమ్మెల్యే బుద్ధి తెలిసింది” అని కేటీఆర్ మాట్లాడారు.

# పామాపురం పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

**సప్లమెంటరీలో 9గురు విద్యార్థులూ గెట్ ఆన్**

**పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసలు**



కొత్తకోట (ప్రశ్న న్యూస్) కొత్తకోట మండలం పామాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులందరూ పాస్ కావడంతో గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి బోర్డు ఎగ్జామ్ రాసిన 25 మంది విద్యార్థుల్లో 16 మంది విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు. మిగతా 9 మంది విద్యార్థులు సైతం సప్లమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అందరికి అందరూ ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పదోన్నతిపై బదిలీ అయి వెళ్లిన టీచర్ మున్నూరు శేఖర్ కృషి లేకపోలేదంటూ గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. ఇదే పాఠశాలలో కొంత కాలంగా నిరుపయోగంగా పడి ఉన్న కంప్యూటర్లనూ దాతల సహాయంతో వినియోగంలోకి తీసుకొస్తుండటంతో విద్యార్థులకు ప్రయోజనం కలుగనుంది. ఇతర గ్రామాల నుంచి ఉన్నత విద్యను అభ్యసించడానికి పామాపురం గ్రామ పాఠశాలకు విచ్చేసే బాల, బాలికలకు బస్ పాస్ లు ఇప్పించేందుకు కొందరు దాతలు ముందుకు రావడం విశేషం. పాఠశాల విద్యార్థుల సంక్షేమాన్ని ఆలోచించి గ్రామస్తుల సహకారంతో సమస్యలను పరిష్కరించే దిశలో ఆలోచించే ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు, రామకృష్ణాపురం వాస్తవ్యులు శేఖర్ చొరవ, కృషి ఉందంటూ ప్రశంసించారు. బదిలీ పై వెళ్లినా తమ ఊరు పాఠశాల విషయంలో ఆయన సహాయ, సహకారాలు ఎప్పుడూ ఇలాగే ఉంటాయని గ్రామస్తులు అభిలషించారు.బదిలీలో భాగంగా కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు రవి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో మరింత కృషి చేయాలని గ్రామస్తులు, యువకులు కోరుతున్నారు.

# ఏపీలో వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

## - వాలంటీర్లు లేకపోయినా పింఛన్లు ఆగలేదు - ప్రభుత్వ ఆలోచన ఏంటో చెప్పిన పవన్ కళ్యాణ్



పిఠాపురం (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై ఆసక్తికర వ్యాఖ్యలు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో పింఛన్ల పంపిణీ గురించి ప్రస్తావిస్తూ వాలంటీర్ల గురించి కామెంట్స్ చేశారు. వాలంటీర్లు లేకపోతే పింఛన్ పంపిణీ ఆగలేదు కదా గత ప్రభుత్వం వాలంటీర్లు లేకపోతే పింఛన్‌ల పంపిణీ ఆగిపోతుందని ఊదరగొట్టిందని విమర్శించారు. ఇప్పుడు వాలంటీర్లు లేరని పింఛన్ల ఆగలేదన్నారు. సచివాయాల ఉద్యోగులు పింఛన్‌లను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం పింఛన్ కూడా పెంచి ఇస్తోందన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి మరీ పింఛన్లు పంపిణీ చేస్తున్నారని గతంలో పింఛన్ల పంపిణీ నాలుగైదు రోజులు తీసుకునేవారన్నారు పవన్ కళ్యాణ్. సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం లోగా 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తవుతుందన్నారు. వాలంటీర్లను ప్రత్యామ్నాయ ఉపాధి ఎలా కల్పించాలి అనే అంశంపై ఆలోచన చేస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం. త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. వాలంటీర్ల విషయంలో పవన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలను గమనిస్తే ఒక్కో సచివాలయానికి పది మంది వరకు ఉద్యోగులు ఉన్నారని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. వీరందరి సేవలు వినియోగించుకుంటే ఒక్క రోజులోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేయొచ్చన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు కచ్చితంగా బాధ్యత, జవాబుదారీ తనం ఉంటుందని సచివాలయ ఉద్యోగి ఎవరైనా ఇకపై డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటికీ అలా చేయరని ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్ దృష్టికి, కూటమి నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగుల్ని, వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారని తమ ప్రభుత్వం వాటిని సరిదిద్దే ప్రయత్నంలో ఉందన్నారు. వాలంటీర్ల అంశంపై ఏపీ మంత్రి కందుల దుర్గేష్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. త్వరలోనే వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని వాలంటీర్లకు కూటమి అన్యాయం చేయబోదన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి అయితే ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీకి సంబంధించి వివాదం రేగింది. టీడీపీ వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకుందని అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆరోపించింది. దీనికి టీడీపీ కౌంటర్‌గా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని చెప్పింది అంతేకాదు వాలంటీర్లకు జీతాన్ని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామని కూడా చంద్రబాబు హామీ ఇచ్చారరు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వాలంటీర్లను మళ్లీ విధుల్లోకి తీసుకుంటారని భావించారు అయితే జులై నెల పింఛన్ల పంపిణీ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు అప్పగించడంతో వాలంటీర్లు ఆందోళనలో ఉన్నారు. ఈ వ్యవస్థను కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు మొదలయ్యాయి అయితే ప్రభుత్వం ఇప్పటి వరకు వాలంటీర్ల విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు.

# చిత్తలూరులో పులకరించిన జెడ్పీ పూర్వ విద్యార్థులు, గురువులు



నల్లగొండ (ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లాలో చిత్తలూరులో జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు 1991 1996 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు మరోసారి ఘనంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 97-98 పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి వెంపటి విజయ్ కుమార్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఆ రోజుల్లో తమకు విద్యా బుద్ధులు చెప్పి తమను తీర్చిదిద్దిన చిన్నప్పటి టీచర్లకు ఆయన కృతజ్ఞత తెలిపారు. తమ ఉపాధ్యాయుల విద్యాబుద్ధులు మాత్రమే కాకుండా ఉన్నతమైన విలువలు నేర్పారని , వాటితోనే తాను ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 1991, 1996 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# దేశంలో నేడు యువత క్రీడలు, వ్యాయమలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం శుభపరిణామం

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలకృష్ణనగర్ సిజేఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి1 స్పోర్ట్స్ మరియు కేఫ్ లను స్థానిక సోమవారం కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం వి1 స్పోర్ట్స్ యజమానులు దేవానంద్, వెంకటేష్ ఎమ్మెల్యే ,కార్పొరేటర్లకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్రికెట్ లో భారత్ ప్రపంచ కప్పును గెలుచుకున్న తర్వాత యువకులందరూ హైదరాబాదులో ఘనంగా వేడుకలు చేసుకున్నారన్నారని తెలిపారు. క్రీడల ద్వారా ఒకవైపు ఆరోగ్యం మరో వైపు క్రీడలపై మక్కువ పెరుగుతుందని, ఇలాంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసిన దేవనంద్, వెంకటేశ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, డివిజన్ అధ్యక్షులు సంతోష్ అంబటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సురేష్ ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్యవైశ్యులు మంథనిలోని సురేష్ డాక్టర్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సురేష్ డాక్టర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు దొరికినందుకు నేను ఆనందంగా భావిస్తున్నాను పవిత్రమైన డాక్టర్ వృత్తి ఎంతో ఉన్నతమైనదని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల అధ్యక్షుడు శివప్రసాద్, ఓల్లాల అశోక్, శంకర్ లింగం టీచర్, భాస్కర్ రెడ్డి లాయర్ తదితరులు పాల్గొన్నారు

# పోలవరం పింఛన్లు పంపిణీ ఒక చరిత్ర

## - బొరగం శ్రీనివాసులు




పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం మండల కేంద్రంలోని బెస్తా వీధి కొత్త పట్టిసీమ గూటాల కృష్ణారావుపేట గ్రామంలో జరిగిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా పింఛన్లు పంపిణీ చేయటం ఒక చరిత్ర అని అన్నారు.

# డాక్టర్ ఇనుముల ప్రదీప్ ను ఘనంగా సన్మానించిన రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ డే సందర్భంగా రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్ ఆధ్వర్యంలో బేగంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ఇనుముల ప్రదీప్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధం మురళి, కుంట చక్రి ,తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసిన ఓయూ జేఏసీ నేతలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని హైదరాబాద్ లోని అసెంబ్లీ ప్రాంగణంలోని విప్ ఆఫసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్, తెలంగాణ ఎస్టీ, ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యకులు డా. పెంట కృష్ణ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తా

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని స్థానిక నాయకులు అధికారుల సహాయ సహకారాలతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలపారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లో సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను నాయకులు ఆయన దృష్టికి తీసుకు రాగా అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఇక్కడ ఉన్న అంగన్వాడి పాఠశాలలో ఆయా మాత్రమే ఉందని, టీచర్ లేకపోవడంతో చిన్నారులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. మరుగుదొడ్లు, వాటర్ కరెంటు కూడా లేదని అసోసియేషన్ సభ్యులు రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ రెవెన్యూ వాటర్ వర్క్స్ అధికారులు సమస్యల పరిష్కారంలో సత్వరమే స్పందించడం తమకు సానుకూల అంశం అన్నారు. పెన్షన్లు, జీరో కరెంటు బిల్లుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, ఎక్కడికక్కడ అణదొక్కడం చేశారని రమేష్ ధ్వజమెత్తారు. అలాంటి పరిస్థితుల్లో నాయకుల పోరాటంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్స్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కుక్కల రమేష్, బాకీ, మాధురి రాము, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు వైద్య సేవలో ఉంటూ..

**- నిండు ప్రాణాన్ని కాపాడే గొప్ప వ్యక్తి డాక్టర్**

**- శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివరెడ్డి**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) పగలు, రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు వైద్యవృత్తిలో నిమగ్నమై అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్‌కు వచ్చే ఎంతో మంది ప్రాణాలను కాపాడే గొప్ప వారు వైద్యులు అని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివ రెడ్డి పేర్కొన్నారు. నిజాంపేట్‌లోని కెఎన్ఆర్ కాలనీలోని సోమవారం ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థోపెడిక్ డాక్టర్ బి. రమేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అఖిలేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి, అడ్మిన్ డాక్టర్ దీప్తిలు పాల్గొని హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్స్ కు, సిబ్బందికి మొమెంటోలు అందజేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించగా అధిక సంఖ్యలో పాల్గొన్న యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో ఏ వ్యక్తి కైనా ఉత్తమ చికిత్సను అందించి పేషంట్‌ను కాపాడటంలో డాక్టర్లు ఎప్పుడు ముందుంటారని, జన్మనిచ్చేది అమ్మ అయితే ప్రాణం పోసేది వైద్యుడనే నానుడి ఉందని, తదనుగుణంగా డాక్టర్లు 24 గంటలు వైద్య వృత్తిలో ఉంటూ పగలనక రాత్రనక కష్టపడుతూ కరోనా లాంటి ప్రాణాంతక రోగాలు వచ్చినప్పుడు కూడా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడింది వైద్యులే అని కొనియాడారు. వైద్యం అనేది ఒక వ్యాపారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యంగా భావించి వైద్య వృత్తిలో కొనసాగాలని వారు పిలుపునిచ్చారు. పెద్ద పెద్ద ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే చికిత్స మాదిరిగానే శ్రీ మీనాక్షి గ్లోబల్ ఆస్పత్రిలో కూడా మంచి వైద్య చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. తమ హాస్పిటల్‌లో అత్యాధునిక వసతులతో అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని అందులో భాగంగానే శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్‌ని స్థాపించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించండి

**-మేడ్చల్ డీఈఓకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, చాలీ చాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న జిల్లాలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూ జేఎఫ్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ)ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా ప్రతినిధుల బృందం సోమవారం డీఈఓ విజయకుమారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో సమస్యలు ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ఇటు ప్రజలతో ఉంటూ సర్వీస్ చేస్తున్న జాబితాలో జర్నలిస్టులు ఉంటారని, జిల్లాలో అలాంటి చాలా మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ పిల్లలను చదివించుకోలేక పోతున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని, జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని కోరారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డీఈఓ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జిల్లాకు చెందిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యావాపురం రవి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ యంపల్లె పద్మారెడ్డి, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, కోశాధికారి అంగూరు గోవిందరావు, ప్రచార కార్యదర్శి సంజీవకుమార్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ వారు డాక్టర్, కుమారును సన్మానించారు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని సహాయ చారిటబుల్ ట్రస్ట్ లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని వారిచే డాక్టర్స్ డే సందర్భంగా మంథని పట్టణం లోని అశ్విని హాస్పిటల్ డా. సాయి కుమార్ శ్రీరామ హాస్పిటల్ డా" కొట్టే కుమార్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు తూము రవీందర్, ట్రస్ట్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్, కార్యదర్శి బుద్ధర్తి సతీష్ కుమార్, డైరెక్టర్ ఐతు డేవిడ్, సభ్యులు మోత్కూరి శ్రీనివాస్ , శశి , తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సుభాష్, ఎస్బిఐ బ్యాంకు స్థాపించి 69 సంవత్సరాలు అయిన సందర్భంలో పండ్లు పంపిణీ. పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు పై దృష్టి సారించాలి

**ప్రజావాణిలో వివిధ ప్రభుత్వ పథకాలపై**

**ప్రజల నుండి 197దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజావాణి లో వివిధ సమస్యలపై ప్రజలు అందిన దరఖాస్తులు స్వీకరించి పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రధాన ధ్యేయమని తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని లేనిపక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయాలని అన్నారుఈరోజు ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు-53, 2%దీఎఖ%-17, పింఛన్లు 36,ఉపాధి ఉద్యోగ అవకాశాలు-05 ఇతర సమస్యలు-96 మొత్తం- 197 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద నీటి ద్వారా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు



**రాజన్న సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణంలోని పలు ముంపు ప్రాంతాల్లో వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా ప్రజలకు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో సిరిసిల్ల లోని శ్రీ నగర్ కాలనీ, శాంతి నగర్, పద్మనగర్లో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లావణ్య తో కలిసి ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సోమవారం ఉదయం పరిశీలించారు. పద్మనగర్ ఈటీపీ నుంచి శ్రీనగర్ కాలనీ, శాంతి నగర్ ప్రాంతాల మీదుగా మానేరులో వరద నీరు కలిసి స్థలాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలతో వచ్చే వరద ముంపుతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించారు. నాళాల్లో ఎలాంటి చెత్త లేకుండా చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, డీవైఈఈ ప్రసాద్, ఏఈ స్వామి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటేష్, టీపీ ఎస్ లు వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ విధానాలను నివారించి, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తాం

**జులై 10న కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయండి.**

**మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ.**

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత పదేళ్లుగా సాగించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సోమవారం మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగారని గుర్తుచేశారు. నేషనల్ మనిటైజేశన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడంలోనే కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలో బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలం వేయడమే నిదర్శనమన్నారు. దుర్మార్గంగా కార్మికులను బలిపశువులు చేస్తూ లేబర్ కోడ్ లను అమలు చేస్తాం అన్నడమే నిధర్శం అన్నారు. కనీస వేతనం 26000 ల అమలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం, కార్మికుల సమ్యలపై కనీసం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలకు అనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓ లను విడుదల చేసిందని, జీ ఓ లో కనీసం ఒక పైన కూడా వేతనం పెంచలేదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్మికుల కోర్కెలు దినం జులై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రాములు, అశోక్, శంకరయ్య, సంగీత, అనితా, నర్సింలు, దేవయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలు.. ఢిల్లీలో తొలి ఎఫ్ ఐఆర్ నమోదు

**ఢిల్లీ :** సోమవారం నుంచి అమలు లోకి వచ్చిన కొత్త చట్టాల కింద ఢిల్లీలో తొలి ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. దేశంలో మూడు కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఈ చట్టాల కింద తొలి ఎఫ్ ఐ ఆర్, ఢిల్లీలోని కమ్లా మార్కెట్ పోలీస్ స్టేషన్లో నమోదైంది. ఓవర్బ్రిడ్జి పక్కనే విక్రయాలు జరిపిన వీధి వ్యాపారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# గ్యాంగ్ రేప్ చేస్తే మరణశిక్ష

**న్యూఢిల్లీ** కేంద్రం తెచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు నేటి నుంచి అమలు కానున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం కొన్ని కేసుల్లో శిక్షలు కఠినం అవుతాయి. చిన్నారులపై సామూహిక అత్యాచారం చేసిన వారికి మరణ శిక్ష లేదా యావజ్జీవ శిక్ష పడనుంది. ఈ కొత్త చట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాల్సి వుంటుంది.

# ప్రొద్దుటూరులో ఫించన్ డబ్బులు మాయం

**కడప :** రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ ముమ్మరంగా సాగుతున్న వేళ వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో పెన్షన్ సొమ్ము పోవడం కలకలం రేపింది. ప్రొద్దుటూరు ఏడో వార్డు సచివాలయం పరిధిలో రూ.4 లక్షల పింఛన్ సొమ్ము మాయమైంది. దుండగులు తన వద్ద నుంచి డబ్బులు దోచుకెళ్లారని సచివాలయ కార్యదర్శి మురళి తెలిపారు. సోమవారం ఉదయం పింఛన్ సొమ్ము పంపిణీ చేసేందుకు వెళ్తుండగా.. స్పృహ తప్పి బైక్ మీద నుంచి కింద పడిపోయానని అన్నారు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న డబ్బుల బ్యాగును ఎవరో ఎత్తుకెళ్లారని పోలీసులకు చెప్పారు. దీంతో అతన్ని ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి తరలించిన పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, పింఛన్ సొమ్ము మాయం కావడంపై పోలీసులు, పురపాలక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు.

# అర్ధరాత్రి కూలిన మిద్దె

**మహబూబ్ నగర్ :** తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది.. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఇంటి మట్టి మిద్దె కూలి ముగ్గురు చిన్నారులతో సహా తల్లి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ వనపట్ల గ్రామంలో జరిగింది.. అర్ధరాత్రి నిద్రిస్తున్న వారిపై భారీ మట్టిదిబ్బలు పడటంతో గొడుగు భాస్కర్.. భార్య గొడుగు పద్మ, పిల్లలు తేజస్విని(6), వసంత(6), రుత్విక్(4) అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. భాస్కర్ కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని అధికారులు తెలిపారు.ఎప్పటిలాగే ఆదివారం రాత్రి భోజనం ముగించుకొని కుటుంబ సభ్యులు అందరూ నిద్రకు ఉపక్రమించారు. ముందు గదిలో గొడుగు భాస్కర్ తల్లిదండ్రులు పడుకోగా? రెండవ గదిలో భాస్కర్ తన భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రించారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఒక్కసారిగా మిద్దె కూలీ మట్టి దిబ్బలు, దూలాలు వారిపై పడిపోయాయి. మట్టి దిబ్బల కిందే ముగ్గురు పిల్లలతో సహా తల్లి తుదిశ్వాస విడిచారు. మొదట తండ్రి భాస్కర్ సైతం ప్రాణాలు కోల్పోయాడని భావించారు. శరీరంలో కదలిక కనిపించడంతో స్థానికులు ఆయనకు సీపీఆర్ నిర్వహించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అస్పత్రికి తరలించారు. ప్రస్తుతం భాస్కర్ అక్కడే చికిత్స పొందుతున్నారు.దీంతో వనపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముగ్గురు చిన్నారులు, తల్లి మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కళ్లముందే ఆడుకుంటు తిరిగే చిన్నారులు విగతజీవులుగా పడి ఉండడాన్ని తట్టుకోలేక గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. భారీ వర్షానికి ఇంటి మిద్దె కూలినట్లు చెబుతున్నారు.జిల్లా అస్పత్రిలో నలుగురు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి పరామర్శించారు. చికిత్స పొందుతున్న భాస్కర్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున పరిహారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.భారీ వర్షాలతో మట్టిమిద్దె బాగా తడిసిపోవడమే ప్రమాదానికి కారణమని పోలీసులు, గ్రామస్థులు అంచనా వేస్తున్నారు. ఇటువంటి మట్టె మిద్దెలు ఉన్నవాళ్లు, పురాతన ఇళ్లలో నివసించే వారు తక్షణమే ఖాళీ చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

# త్వరలో స్త్రీలకు ఉచిత బస్సు పథకం

**విశాఖపట్నం** ఫ్రీ బస్సు పథకంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తా మని, మహిళలకు తీపి కబురు చెబు తామని అన్నారు. విశా ఖ నుంచే ఈ పథకం ప్రారంభమవుతుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ప్రస్తుతం ఈ పథకం అమ లవుతోన్న తమిళనా డు, తెలంగాణ, కర్ణాటకల్లో పర్య టించి అధ్యయనం చేస్తామని చెప్పారు.ఈ సందర్భం గా ఆర్టీసీ విలీనం విషయంలో గత ప్రభుత్వంపై మంత్రి విమర్శలు గుప్పించారు. మాజీ సీఎం వైఎస్ జగన్..

ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేయలేదని ఆరోపించారు. సిబ్బంది,ఉద్యోగులకు ఇబ్బంది లేకుం డా ఆర్టీసీని ప్రక్షాళన చేస్తామని ఆయన ఉద్ఘాటించా రు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతామని రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## పొద్దు తిరుగుడు పంటతో
# అధిక లాభాలు అధిక దిగుబడి
**– మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్.**



**కమాన్ పూర్** పొద్దుతిరుగుడు పువ్వుతో అధిక లాభాలు చేకూరుతాయని మండల వ్యవసాధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . బిల్వాన్ టెక్ సన్స్ ఒకటి రకం నూనెను కలిగి ఉంటుంది అని పేర్కొన్నారు. యాసంగి వాన కాలంలో రెండు కాలాలకు సాగు అనుకూలంగా ఉంటుందని బూజు తెగులు అన్నారు. ఇట్టి పొద్దుతిరుగుడు విత్తనాలు వ్యవసాయ శాఖ వారు ఉచితంగా రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు ఇది ఎకరాకు రెండు కిలోల విత్తనాలు సరిపోతాయని స్పష్టం చేశారు. మీరు నిల్వ ఉందని ఎర్రచౌక ఇసుక రేగడి మరియు ఒంద్రు నేలలు ఈ పంట సాగుకు అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. కంది మరియు పొద్దు తిరుగుడు అంతర్ పంటలుగా అలాగే ఆయిల్ ఫామ్ లో సైతం పొద్దుతిరుగుడు విత్తనాలు నాటుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సంప్రదించాలని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ 72 88894158 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా
# పింఛన్ల పండుగ కార్యక్రమం



**తుగ్గలి** తుగ్గలి మండల వ్యాప్తంగా జులై 1 సోమవారం రోజున ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగను తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పింఛన్ లబ్ధిదారులు పాలాభిషేకాన్ని నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. గత మూడు నెలల పింఛన్ పెంపు 3 వేలతో పాటుగా,జులై నెల పించను 4 వేలతో కలిపి మొత్తం 7వేల రూపాయలను ఉదయాన్నే గ్రామ సచివాలయ ఉద్యోగులు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లను అందుకున్న అవ్వ తాతలు, వికలాంగులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసి పాలాభిషేకాలను నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను 1000 పెంచి పెద్దకొడుకుల మమ్మల్ని ఆదరించారని పింఛన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన తుగ్గలిలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, వీఆర్వో రహిమాన్,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పులిశేఖర్ లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెంచిన ఎన్టీఆర్ పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా ఉప్పర్లపల్లె గ్రామం నందు సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించి సచివాల ఉద్యోగుల తో పాటుగా,గ్రామ టిడిపి నాయకులు అప్పా వేణు,నీలా ప్రసాద్,నీలా మనోహర్, అప్పా వెంకటేష్,అప్పా జగన్, ఈశ్వరయ్య,ఈడిగ శ్రీనివాసులు, సుంకప్ప,హరిజన కంబగిరి,శ్రీరాములు, ఓబులేసు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా చెన్నంపల్లి గ్రామం నందు సర్పంచ్ రంగమ్మ, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సర్పంచ్ సలహాదారులు వెంకటపతి,మా భాష,షాషావలి,రాజేంద్ర గౌడ్ లు లవ్ యు దారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా బొందిమడుగుల గ్రామం నందు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించి పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకట రాముడు, మోహన్ వీరేంద్ర హుస్సేన్ నాగేష్ సుంకన్న మరియు సచివాలయ ఉద్యోగులు ఉషారాణి తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలో పింఛన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా జొన్నగిరి గ్రామం నందు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఓబులేసు,బాలన్న,మాజీ ఎంపీపీ గురుస్వామి, మిద్దె వెంకటేశ్వర్లు,మిద్దె రవి,సంఘాల కృష్ణ,ఈఓఆర్డి గోపాల్ తదితరులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా నల్లగొండ గ్రామం నందు టిడిపి నాయకులు రవి,సచివాలయ ఉద్యోగి శంకర్ ల ఆధ్వర్యంలో గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.

## భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలి



**పరవాడ :** భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం లంకెలపాలెం – పరవాడ రోడ్డుపై పరవాడ మండల ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత 2023 పేరు మీద డిసెంబర్ 21వ తేదీన పార్లమెంటులో బిల్లుని ఆమోదించింది దానికి రాష్ట్రపతి డిసెంబర్ 25వ తేదీన ఆమోద ముద్ర వేశారు ఆ చట్టంలోని సెక్షన్ 106 (1) (2) ప్రకారం యాక్సిడెంట్ కేసులలో డ్రైవర్లకి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష 10 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని ఇది అత్యంత ప్రమాదకరమైనటువంటిది దీనిని అనకాపల్లి జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల మీద తీవ్రమైనటువంటి అలజడి అసంతృప్తి ఆందోళనకి గురిచేస్తూ ఉన్నది అసలు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి కారణాలు ఏంటి అనేటటువంటి పరిశీలించకుండా ప్రమాదాల నివారించడానికి అవసరమైనటువంటి చర్యలు చేపట్టకుండా డ్రైవర్లది పూర్తి బాధ్యత చేయడం సరి కాదని గని శెట్టి అన్నారు. మోటార్ కార్మికులకు అండగా ఉండాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే వాళ్ల మీద ఎటువంటి చట్టాలు తీసుకొచ్చి జైల్లో పెట్టే విధంగా చట్టం చేయడం దుర్మార్గమని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన పెద్ద ఎత్తున ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో లంకెలపాలెం ఆటో యూనియన్ నాయకులు ఎస్ గోవిందు, కే అప్పారావు, ఎన్ ముసిలి, డి మధు, వై నాగేష్, ఎస్ సన్యాసిరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రారంభం

**అమరావతి** ఏపీలో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. నేటి నుంచి 7వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. జులై 4 నుంచి 10 వరకు ధ్రువపత్రాల పరిశీలన, 8-12 వరకు కోర్సులు, కళాశాలల ఎంపిక కోసం ఆప్షన్ల నమోదుకు అవకాశం ఇచ్చారు. 13న ఆప్షన్ల మార్పు, 16న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 17-22లోపు కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. జులై 19 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఇటీవల కన్వీనర్ నవ్య ప్రకటించారు

## హోదాపై చంద్రబాబు మాట్లాడడంలేదు
**– వైఎస్ షర్మిలా రెడ్డి**

**విజయవాడ** బీహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ తీర్మానం చేసి మోడీ ముందట డిమాండ్ పెడితే, ఏపీకి హోదాపై చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదని ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. మోడీ సర్కార్ లో కింగ్ మేకర్ గా ఉన్న మీరు, హోదాపై ఎందుకు మౌనం వహిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజధాని లేని రాష్ట్రంగా బీహార్ కంటే వెనకబడి ఉన్నామని మీకు తెలియదా ? 15 ఏళ్లు హోదా కావాలని అడిగిన రోజులు మీకు గుర్తులేదా ? రాష్ట్ర అభివృద్ధిలో ఏపీ 20 ఏళ్లు వెనకబడిందని చెప్పింది మీరే కదా ? హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసంహరణ అని ఎందుకు అడగడం లేదు ? మోసం చేసిన మోడీతో హోదాపై సంతకం ఎందుకు పెట్టించలేరు ? ప్రత్యేక హోదాపై మీ వైఖరి ఏంటో చెప్పాలని, రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం దగ్గర హోదా డిమాండ్ పెట్టాలని, చంద్రబాబు ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. – ప్రత్యేక ప్యాకేజీలు కాదు...రాష్ట్ర అభివృద్ధికి హోదా ఒక్కటే మార్గమని అని గుర్తు చేస్తున్నామని అన్నారు.

## జలపాతంలో పడి ఒకే కుటుంబానికి
# చెందిన ఆరుగురు గల్లంతు



**ముంబయి :** జలపాతంలో పడి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు గల్లంతైన సంఘటన మహారాష్ట్ర లోనావాలా ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. ఓ కుటుంబంలో ఆరుగురు సభ్యులు సరదా కోసం విహారయాత్రకు వెళ్లారు. లోనావాలాలోని ఓ డ్యామ్ వద్దకు జలపాతాన్ని వారు వీక్షిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఆరుగురు జలపాతంలో పడిపోయారు. నీటిలో కొట్టుకొనిపోయి రిజర్వాయర్‌లో మునిగిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజఈతగాళ్ల సహాయంతో గాలించగా మహిళ, ఇద్దరు బాలికల మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిపారు. మిగితా ముగ్గురు కోసం గాలిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## నేడు ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం




బ్రేకింగ్ నుంచి ఎక్స్‌క్లూజివ్ న్యూస్ వరకు అందిస్తూ క్రీడా అభిమానులను ఎల్లప్పుడు అప్ డేట్ చేసే క్రీడా జర్నలిస్ట్‌ల సేవలు మరువలేనివి. ప్రతి క్రీడాకారుడు గురించి వార్తలు అందిస్తూ ప్రతి క్రీడా అభిమానిని అప్డేట్ చేయడంలో ఈ జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తుంటాయి. క్రీడారంగంలో ప్రతీ ఆట గురించి అద్భుతమైన విశ్లేషణలు ప్రచురిస్తూ క్రీడా అభిమానులను మంత్ర ముగ్ధుల్ని చేస్తున్నారు. ఈ పాత్రికేయుల కారణంగానే చాలా ఆటల గురించి సామాన్య ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన వచ్చింది. వారు తమ రిపోర్టింగ్ తో అద్భుతమైన ఆటలు ప్రపంచానికి పరిచయం చేశారు.ప్రపంచ క్రీడా పాత్రికేయుల దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 2 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ ల పనిని గుర్తించడం మరియు వారి పనిలో మరింత మెరుగ్గా పనిచేయడానికి వారిని ప్రోత్సహించడం ఈ రోజు లక్ష్యం. క్రీడా పాత్రికేయులు ప్రపంచంలోని మిలియన్ల మంది ప్రజలకు వివిధ క్రీడలపై సమాచారాన్ని స్వీకరించడానికి సహాయం చేస్తారు. ఈ వృత్తి ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల ఆటల అభివృద్ధికి సహాయపడుతుంది. ఈ పాత్రికేయులు తమ వృత్తిలో తమ ప్రమాణాలను కొనసాగించడానికి కొన్ని సంఘాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కనుగొనబడింది మరియు ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ప్రెస్ అసోసియేషన్ చే ఐక్యం చేయబడింది. ప్రపంచ క్రీడా పాత్రికేయ దినోత్సవాన్ని 1994లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ప్రెస్ అసోసియేషన్ (ఏఐపీఎస్) సంస్థ యొక్క 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థాపించబడింది. 1924 జూలై 2న పారిస్ లో జరిగిన సమ్మర్ ఒలింపిక్స్ సందర్భంగా ఏఐపీఎస్ ఏర్పడింది.

## అనుమానంతో ప్రియురాలి దారుణ హత్య





**రంగారెడ్డి** ఉప్పల్ బగాయత్ లో ఓ మహిళా రియలేస్టేట్ వ్యాపారిని ప్రియుడే కారు తో ఢీకొట్టి మర్ధర్ చేసిన వైనం ఇది. కొమ్మవారి మంజుల(40) అనే మహిళ ఎస్ ఎన్ ఎస్ రియల్ ఎస్టేట్ కంపెనీలో డైరెక్టర్ గా పనిచేస్తుంది. మంజులతో అక్రమ సంబంధం కొనసాగిస్తూన్న చంద్రమౌళి, మంజుల మరో వ్యక్తితో చనువుగా ఉంటుంది అనే అనుమానంతో కారుతో ఢీ కొట్టి హత్య చేశారు. రామంతాపూర్ శ్రీనగర్ కాలనీకి చెందిన పెన్నాం చంద్రమౌళి (47) ఉప్పల్ నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ కంపెనీలో డైరెక్టర్ మంజుల వద్ద పనిచేస్తున్నాడు.చంద్రమౌళికి మంజులతో మూడేళ్ల నుంచి వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే మూడు నెలల నుంచి మరో వ్యక్తితో సదరు మహిళ సన్నిహితంగా ఉందని చంద్రమౌళి అనుమానం పెంచుకున్నాడు.అంతే కాకుండా మృతురాలు చంద్రమౌళి దగ్గర నుంచి రూ.28 లక్షలు తీసుకొని అడిగితే ఇవ్వడం లేదని తెలిసింది. దీంతో ఆమె మీద కక్ష పెంచుకొని మద్యం సేవించి ఆదివారం రాత్రి సమయంలో ఉప్పల్ భగయత్ కి తీసుకవచ్చి కారుతో ఢీ కొట్టి హత్య చేశాడు. మృతురాలు దుస్తులు లేకుండా మర్డర్ కావడం పలు అనుమానాలు కల్గిస్తుంది. నిందితుడు నేరుగా ఉప్పల్ పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోయాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన
# కొత్త నేర న్యాయ చట్టాలు
**– న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో**
**ఓ చిరు వ్యాపారిపై మొదటి ఎఫ్ఐఆర్ నమోదు**

**న్యూఢిల్లీ :** బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు ముగింపు పలుకుతూ వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేర న్యాయ చట్టాలు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్) చట్టాలను తీసుకువచ్చారు. ఈ క్రమంలో కొత్త చట్టాల కింద తొలి కేసు నమోదయింది. అదికూడా దేశ రాజధానిలోనే కావడం గమనార్హం.న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ చిరు వ్యాపారిపై గత అర్ధరాత్రి ఎఫ్ఐఆర్ నమోదయింది. పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా.. ఆ వ్యాపారి రోడ్డు మీద గుట్కా, వాటర్ బాటిల్స్ అమ్ముతూ వారికి కనిపించాడు. దీంతో దుకాణం రోడ్డుగా అడ్డంగా ఉన్నదని, దానిని తీసేయాలని ఆ వ్యాపారికి చెప్పారు. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ అతను వినకపోవడంతో భారతీయ న్యాయ సంహిత క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 ప్రకారం.. కమలా మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదుచేసినట్లు పోలీఉలు తెలిపారు. నిందితుడిని బీహార్‌లోని పాట్నాకు చెందిన పంకజ్ కుమార్‌గా గుర్తించారు. ఈ సెక్షన్ ప్రకారం.. రోడ్లను ఆక్రమించడం, తద్వారా ప్రమాదాలకు కారణం కావడం లాంటి చర్యలు నేరంగా పరిగణించి జరిమానా విధిస్తారు. జరిమానా రూ.5 వేల వరకు ఉంటుంది.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో
# సిటీ పోలీస్ యాక్ట్ అమలు
**– లీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



**సిద్దిపేట** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (జీ )నుండి (ట ) మరియు 22 (2) (జీ) ు ( ఎ), ు 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఔనీ ఎచీ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం, 2-07-2024 ఉదయం 6:00 నుండి 17-07-2024 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 2-07-2024 ఉదయం 6 గంటల నుండి 17-07-2024 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 టఎ (ం), 45టఎ (ం), 65టఎ (ం), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, రెగ్యులేషన్ ు కంట్రోల్, రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఎఖఅ, సెక్షన్ 70(ం), 70(ః) 70 అ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు
# ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి
**– సిపి ఎం. శ్రీనివాస్**



**రామగుండం** చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరిగురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.? బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండిరామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు మరియు పోలీస్ శాఖా పరంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ. మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీంలు, ఏర్పాటు చేసి అందరి సమన్వయంతో విధులు నిర్వర్తించి రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిదిలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్. ఐజి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపడుతున్నామని సిపి తెలిపారు.రామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలో ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తూ కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ లకు సమాచారం అందించాలని ఈ ట్రోల్ ఫ్రీ నంబర్స్ 24/7 అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మంచిర్యాల సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9848815120, జైపూర్ సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9441122702 బెల్లంపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9490435081 పెద్దపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 8712656507 గోదావరిఖని సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్ఐ. 9885508894 లకు ఫోన్ చేసి సమాచారం అందించగలరు అని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.

# బచ్చల మల్లి'గా అల్లరి నరేశ్




ఇటీవలే 'ఆ.. ఒక్కటీ అడక్కు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు అల్లరి నరేశ్. ఇప్పుడు 'బచ్చల మల్లి'గా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న ఈ సినిమాని సుబ్బు మంగదేవి తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అమృత అయ్యర్ కథానాయిక. రావు రమేశ్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఆదివారం అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఆ ప్రచార చిత్రంలో నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించారు. ఇంటి ముందు భగవద్గీత వినిపిస్తున్న మైక్ సెట్‌ను విసిరికొట్టడం.. బార్‌లో శత్రువులపై విరుచుకుపడిన తీరు.. ఈ చిత్రంలో ఆయన పాత్ర ఎంత మాస్‌గా కనిపించనుందో తెలియజేస్తున్నాయి. 'ఏయ్ ఎవడి కోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ ఆఖర్లో నరేశ్ చెప్పిన డైలాగ్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా సెప్టెంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది. అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం తన నుంచి ఓ కొత్త కబురు వినిపించింది. 'ఫ్యామిలీ డ్రామా' అనే చిత్రంతో ఓటీటీ వేదికగా ప్రేక్షకుల్ని మెప్పించిన మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అంటూ చిత్ర నిర్మాతలు విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. దీన్ని బట్టి ఇదొక వైవిధ్యభరితమైన కథతో రూపొందనున్నట్లు అర్థమవుతోంది. అంతేకాదు దీంట్లో నరేశ్ పాత్ర అందర్నీ ఆశ్చర్యపరిచే విధంగా ఉంటుందని తెలిసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# కల్కి చిత్రానికి ఆదరణపై నాగ్ ధన్యవాదాలు

## ఇదో అరుదైన మూవీ అంటూ వీడియో విడుదల

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంటోంది. తాజాగా అమెరికన్ ఆడియన్స్‌కు దర్శకుడు కృతజ్ఞతలు చెప్పారు. ఓ ప్రత్యేక వీడియో విడుదల చేస్తూ.. సినిమాను ఆదరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.'మా నుంచి వచ్చే ప్రతి సినిమాకు అమెరికన్ ఆడియన్స్ చాలా సపోర్ట్‌గా నిలుస్తున్నారు. మంచి సినిమాకు అండగా ఉంటారు. అందరికంటే ముందుగా 'కల్కి'ని ఆదరించారు. వారి చిత్రంగా భావించి సపోర్ట్ చేశారు. మీ స్నేహితులను, బంధువులను కూడా కల్కికి తీసుకెళ్లండి. ఎందుకంటే ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. వీటిని బిగ్‌స్క్రీన్‌పై చూస్తే వచ్చే ఆనందం ఎప్పటికీ గుర్తుంటుంది. ఇప్పటికే థియేటర్లో చూసినవాళ్లు దీన్ని ఎక్స్‌పీరియన్స్ చేసుంటారు' అంటూ చిత్రాన్ని సపోర్ట్ చేస్తున్నందుకు నాగ్ అశ్విన్ థ్యాంక్స్ చెప్పారు. ఇక ఈ చిత్రం ప్రీ బుకింగ్స్ సేల్స్‌లోనే ఓవర్సీస్‌లో రికార్డులు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా వసూళ్ల విషయంలో కల్కి అక్కడ మరో ఘనత సాధించింది.



నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ఇప్పటివరకు 11 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. మొదటి వారంలోనే ఈ మార్క్‌ను చేరుకోవడం విశేషం. ఇంత తక్కువ సమయంలో ఏ భారతీయ సినిమాకు ఈ స్థాయి వసూళ్లు రాలేదని చిత్రబృందం తెలిపింది ఈ సినిమా మరెన్నో రికార్డులు సొంతం చేసుకోవడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ప్రభాస్‌తో పాటు అగ్రతారల నటనపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. విజువల్ వండర్‌గా ఉందంటూ చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు.

# పంద్రాగస్ట్ రోజు రానున్న తంగలాన్



కోలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా ప్రేక్షకుల ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో తంగలాన్ ఒకటి. తమిళ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ రావడంతో పాటు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఇక ఈ సినిమా విడుదల తేదీ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాను మొదట జనవరి 26 విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఆ తర్వాత ఫిబ్రవరిలో విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అప్పుడు కూడా ఈ సినిమాకు కలిసి రాలేదు. అయితే తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై ఒక సాలిడ్ అప్‌డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీని ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆగష్టు 15 రేసులో ఉన్న పుష్ప 6 డిసెంబర్‌కు వాయిదా పడగా.. ఆ స్థానంలో రామ్- పూరీ కాంబోలో వస్తున్న డబల్ ఇస్మార్ట్ వస్తుంది. ఇక ఆగష్టు 15 కి తంగలాన్ కూడా వస్తే బాక్సాఫీస్ క్లాష్ ఏర్పడే అవకాశం ఉంది.కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.. ఈ చిత్రం విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనిపై సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ అప్‌డేట్ ఇచ్చారు. 'సినిమా మ్యూజిక్ పనులు పూర్తయ్యాయి. నాకు సాధ్యమైనంతవరకు బెస్ట్ మ్యూజిక్ ఇచ్చాను. సినిమా అద్భుతంగా వచ్చింది. త్వరలోనే మైండ్ బ్లోయింగ్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. మరో ఇండియన్ మూవీ చరిత్ర సృష్టించనుంది' అని పేర్కొన్నారు. ఇప్పటికే దీని టీజర్‌కు భారీ స్పందన వచ్చింది. ఓ సందర్భంలో విక్రమ్ దీని గురించి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఏ సినిమా కోసం ఇంత కష్టపడలేదన్నారు. విభిన్నకథతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో గ్లామర్‌కు చోటులేదన్నారు. ఈ సినిమా చూస్తున్నంతసేపు ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్తారని హామీ ఇచ్చారు.


# అజిత్ తాజా చిత్రం విడాముయర్చి




తమిళ స్టార్ నటుడు అజిత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి'. ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. ఎంత వాడు గాని తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మూవీ నుంచి ఎప్పుడెప్పుడు అప్‌డేట్ వస్తుందా? అజిత్ లుక్ ఎలా ఉంటుందా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ అందిస్తూ మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ ప్రస్తుతం నెట్టింట హల్ చల్ చేస్తోంది. కోలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, రెజీనా కసాండ్రా, అరవ్ కిజర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు

# కలెకక్షన్లలో దూసుకుపోతున్న కల్కి

## 4రోజుల్లోనే రూ.555 కోట్ల మార్క్ టచ్




టాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్‌గా కల్కి 2898 ఏడీ సత్తా చాటుతుంది. మొదటిరోజు నుంచే కలెక్షన్ల సూనామీ సృష్టిస్తున్న ఈ చిత్రం నాలుగో రోజు కూడా అదే రిపీట్ చేసింది. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించగా వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో జూన్ 27 గురువారం ప్రేక్షకుల మందుకు వచ్చి మొదటి రోజు నుంచే భారీ వసూళ్లను రాబడుతుంది. ఓపెనింగ్ రోజే రూ.191.50 కోట్లు వసూల్ చేసిన సినిమా మూడు రోజుల్లోనే రూ.415 కోట్లు వసూళ్లను రాబట్టింది. ఇక తాజాగా ఆదివారం కలెక్షన్స్‌ను చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా 4రోజుల్లోనే రూ.555 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి ఐదో సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి- 1, 2, ఆర్ఆర్ఆర్, సలార్ పేరిటా ఉన్నాయి. విశేషం ఎంటంటే ఇందులో నాలుగు సినిమాలు ప్రభాస్‌వే కావడం విశేషం. మరోవైపు ఈ వారం టికెట్లు రేట్లు తగ్గనుండడంతో మూవీ కలెక్షన్లు మరింత పేరిగే అవకాశం ఉంది. సినిమాలో ప్రభాస్, దీపికా పదుకోణె, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దిశా పటాని, రాజేంద్ర ప్రసాద్, శోభన తదితరులు ముఖ్యపాత్రల్లో నటించగా.. టాలీవుడ్ స్టార్ నటుడు విజయ్ దేవరకొండ అర్జునుడి పాత్రలో మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ఒక యోధుడి పాత్రలో కనిపించాడు. ఇంకా వీళ్లే కాకుండా సీతారామం భామ మృణాల్ ఠాకూర్, మలయాళ నటి అన్నా బెన్, హాస్య నటుడు బ్రహ్మానందం, టాలీవుడ్ దర్శకులు ఆర్జీవీ, రాజమౌళి, జాతి రత్నాలు దర్శకుడు కేవీ అనుదీప్, ఫరియా అబ్దుల్లా, అవసరాల శ్రీనివాస్ తదితరులు ఇందులో నటించారు.

# ఇక హిందీలోనూ .. ఆకాశమే నీ హద్దురా..!



మహిళా దర్శకుల్లో సుధా కొంగరకు ప్రత్యేక శైలి ఉంది. ఆమె ఎంచుకునే కథలు, తెరకెక్కించే తీరు విభిన్నం. అందుకు ఆమె తెరకెక్కించిన చిత్రాలే నిదర్శనం. ప్రస్తుతం ఆమె 'సర్ఫిరా' సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రం సూర్య నటించిన 'ఆకాశం నీ హద్దురా'కు రీమేక్‌గా తెరకెక్కింది. జులై 12న విడుదలకానుంది. అయితే ఈ చిత్రం తర్వాత పైప్‌లైన్లో ఏ చిత్రం ఉందనే విషయాన్ని సుధా ఇప్పటిదాకా వెల్లడించలేదు. సూర్యతో 'పురాణనూరు' అనే చిత్రం చేయనున్నట్లు ఓ ప్రకటన వచ్చింది. అయితే అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే ఆ చిత్రం ఆగిపోయిందనే టాక్ కూడా నడుస్తోంది. కోలీవుడ్ మీడియా వార్తల ప్రకారం సుధా తదుపరి చిత్రం ధనుష్‌తో ఉంటుందని టాక్. ఇప్పటికే ఈ విషయమై సంప్రదింపులు, చర్చలు మొదలైనట్లు సన్నిహిత వర్గాల నుంచి సమాచారం. సూర్యతో చేయాల్సిన కథనే ధనుష్‌తో చే?స అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సర్ఫిరా' విడుదల తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ధనుష్ ప్రస్తుతం 'రాయన్'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర' చిత్రంలో నటిస్తున్నారు.

# నటుడు శివాజీ కొత్త సినిమా అనౌన్స్

మిడిల్‌క్లాస్ బయోపిక్ ద్వారా బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను సక్సెస్ ఫుల్‌గా స్టార్ట్ చేశాడు టాలీవుడ్ సీనియర్ నటుడు శివాజీ. అయితే ఈ వెబ్ సిరీస్ తర్వాత మళ్లీ అదే బ్యానర్‌లో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు శివాజీ. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా కొత్త మూవీ అనౌన్స్ చేసి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శివాజీ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ ఎస్ఎల్ఆర్ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తే.. లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఎస్ఎల్ఆర్ అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలిపింది. మరోవైపు వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'కూర్మ నాయకి చిత్రంలో కూడా శివాజీ కీలక పాత్రలో నటించబోతున్నాడు.



# ఔట్ సోర్సింగ్ సిబ్బందికి బదిలీలు వర్తించవా.?

**ఉప్పల్ నియోజకవర్గంలో అధికారులకు సిబ్బందికి బదిలీలు లేవా.?**

**- ఔట్ సోర్సింగ్ సిబ్బంది కి బదిలీలు వర్తించవా.?**

**- కాప్రా ,ఉప్పల్ సర్కిల్లో పాతుకుపోయినా ఔట్ సోర్సింగ్ సిబ్బంది**

**- ఔట్ సోర్సింగ్ సిబ్బంది మాట అధికారులు వింటారా.?**

**- ఔట్ సోర్సింగ్ సిబ్బందికి బదిలీలు లేక ఉప్పల్ నియోజకవర్గంలో వారిదే పెత్తనం**

**- ఎవరిని లెక్క చేయరు, ఫోన్లు ఎత్తరు అవినీతిలో వాళ్ళదే రాజ్యం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లో కాప్రా సర్కిల్, ఉప్పల్ సర్కిల్లో అనేక సంవత్సరాలుగా కొంతమంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, అవుట్సోర్సింగ్ సిబ్బంది కి బదిలీలు లేక ఒకే విభాగంలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. తమ తమ సర్కిలలో ఉన్న రాజకీయ నాయకులతో, కాలనీ పెద్దల తో స్నేహపూర్వకంగా ఉంటూ, తమకు కావలసిన పనులను చక్కదిద్దుకుంటూ కొన్ని సంవత్సరాలుగా వాళ్లు పని చేసే విభాగాలలో పాతుకపోయారని, అధికారులకు స్థాన చలనం జరిగినా కిందిస్థాయి అధికారులు, సిబ్బందికి స్థానచలనం లేక వారు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుంది. అధికారులు సైతం కిందిస్థాయి సిబ్బంది చెప్పిన మాటలే వింటూ వారు పని చేస్తున్నారని, కాప్రా సర్కిల్లో ఎన్నో సంవత్సరాలుగా ఇంజనీర్ విభాగం, ఎలక్ట్రికల్ టౌన్ ప్లానింగ్, యు సి డి, ఇన్ వర్డ్, శానిటేషన్ లలో సంవత్సరాల పై బడి ఇక్కడే విధులు చేస్తున్నారని, శానిటేషన్ విభాగంలోని ఎస్ఎఫ్ఐ లు వీరిదే తతంగం నడుస్తుందని, ప్రభుత్వ విభాగాల్లో పని చేసే గవర్నమెంట్ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ప్రారంభమైన ఎన్నో సార్లు అధికారులు చాలా సార్లు మారిన కిందిస్థాయి సిబ్బందిని మాత్రం మార్చకపోవడం చర్చనీయంగా మారింది. కాప్రా, ఉప్పల్ సర్కిల్లో శానిటేషన్, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, విభాగంలో, చైన్ మాన్లు, తమ చేతివాటం చూపిస్తున్నారని, శానిటేషన్ విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్ ట్రేడ్ లైసెన్స్ లు కమర్షియల్ లైసెన్స్ లు ఇచ్చేటప్పుడు అధికారుల కన్నా కిందిస్థాయి సిబ్బంది పెత్తనం కొనసాగిస్తున్నారని, బిల్ కలెక్టర్లు, టాక్సీ ఇన్స్పెక్టర్లు తమకు నచ్చిన వ్యక్తిని పర్సనల్స్ గా పెట్టుకొని మొటేషన్ అలాగే అసెస్మెంట్ చేయడానికి వారు ఇష్టం ఉన్నంత డబ్బులు అడుగుతున్నారని, కాప్రా, ఉప్పల్ సర్కిల్లో మున్సిపల్ టాక్స్ లు కూడా ఇష్టం వచ్చినట్టు వేస్తున్నారని, కొంతమంది కి కమర్షియల్ బిల్డింగ్ లు ఉన్నా కూడా టాక్సు తక్కువ వేస్తున్నారని దీని వెనుక భారీగా లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యాసంస్థ ల్లో అసెస్మెంట్ సమయంలో తమ చేతివాటం చూపించి, వారు ఏది చెప్తే అదే టాక్స్ రూపంలో రాస్తున్నారని, ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కింది స్థాయి సిబ్బంది తమ జేబుల్లో నింపుకుంటున్నారని, ఉప్పల్ నియోజకవర్గంలో చాలా వరకు ఇండ్లకు అసెస్మెంట్ లేవని పాత బిల్డింగ్ల పై కొత్త బిల్డింగులు కట్టిన టాక్సు చాలా తక్కువగా వస్తున్నాయని వంద గజాల్లో ఇల్లు కట్టుకున్న వారికి ఎక్కువ టాక్సు వస్తున్నాయని నాలుగు అంతస్తుల బిల్డింగ్ కట్టుకున్న వారికి మా కంటే చాలా తక్కువ టాక్స్ లు వస్తున్నాయని ప్రజలు అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడై తే కాసులు కనిపిస్తున్నాయో, అక్కడే అధికారులు తమ కావలసిన పనిని చేసుకుంటున్నారని ,సామాన్య మధ్యతరగతి ప్రజల మాటలు వినకుండా కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయాని కి భారీ గా గండి కొడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కొంత మంది వివిధ విభాగాల్లో పని చేసే సిబ్బందిని ట్రాన్స్ఫర్ చేస్తే తప్ప ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న సమస్య లు తీరవని అధికారులకు కూడా తెలవకుండా కిందిస్థాయి సిబ్బంది అవుట్సోర్సింగ్ సిబ్బంది తమ చేతివాటం చూపిస్తున్నారు. తమ సమస్యలు చెప్పుకుందామంటే కూడా అధికారుల దగ్గరి కి కిందిస్థాయి సిబ్బంది వెళ్లనివ్వరని ,అధికారులకు ఫోన్ చేసినా కూడా ఫోన్లు కూడా లిఫ్ట్ చేయరని, మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ముఖ్యంగా కాప్రా, ఉప్పల్, మున్సిపాలిటీ లో ఉన్న అధికారులను, సిబ్బందిని మరో జోన్ కు ట్రాన్స్ఫర్ చేస్తే తప్ప కొన్ని సమస్యలు తీరని అధికారుల కు సైతం తెలవని భాగోతాలు అవుట్సోర్సింగ్ లో పని చేస్తున్న సిబ్బంది పూర్తి పూర్తిస్థాయిలో తెలుసని దానితో తమ పెత్తనం కొనసాగిస్తున్నారు. పేరుకు ఔట్సోర్సింగ్ సిబ్బంది అయినా అధికారుల కంటే ఎక్కువ అతి ఉత్సాహం చూపిస్తారని ప్రజల ఫోన్లు కూడా ఎత్తరని ఆరోపణలు ఉన్నాయి ఇక నోటీసులు జారీలో వీళ్ల చేసినన్ని అవకతవకలు ప్రభుత్వ అధికారులు కూడా చేసి ఉండరు. నోటీసులు జారీ చేసి కూడా వాటిని భద్రపరచకుండా రికార్డు మైంటైన్ చేయకుండా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు అన ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా వివిధ విభాగాల్లో పని చేస్తున్న అధికారులను, అవుట్సోర్సింగ్, సిబ్బందిని మరో జోన్ కు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే ఫోన్ కూడా ఎత్తని అధికారులు అవుట్సోర్సింగ్ సిబ్బంది

ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆగడాలు కేవలం ఉప్పల్ నియోజకవర్గంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర పరిధిలో కొనసాగుతున్నాయి వాళ్ళని అడిగే నాధుడే లేడు సంవత్సరాలుగా పాతుకుపోయిన తీయాలన్నా సోయి ఉన్నంత అధికారులకు లేకపోవడం తో వాళ్లు అందిన కాడికి దండుకొని అపర కోటీశ్వరులుగా మారుతున్నారు ప్రభుత్వ ఆదాయానికి దర్జాగా గండి కొడుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించాక ప్రజలు ఎవరైనా ఫోన్ చేస్తే సమస్యలను వింటారు కానీ అదే అధికారులకు ఔట్సోర్సింగ్ కు ఫోన్ చేస్తే లేపరని ఎన్నిసార్లు చేసినా అసలు ఫోన్ కూడా ఎత్తి సరైన సమాధానం చెప్పరని ఎమ్మెల్యే కంటే అధికారుల ఓవరాక్షన్ చాలా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వింటారని, వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఫోన్లు కూడా లేపే సమయం ఉండదని, ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపించి వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిని వేరే విభాగాలకు వేరే ప్రాంతాలకు బదిలీ అధికారులకు తమ సమస్యలు చెప్పుకుందాం అంటే విసిటింగ్ టైం లో కూడా అధికారులు తమ స్థానాల్లో ఉండటం లేదని, ఉదయం ఆఫీసులకు లేటుగా వస్తున్నారని సమయపాలనకు అధికారులు రావాలని, ప్రభుత్వం ఇస్తున్న జీతాలు కాకుండా, అక్రమ సంపాదనకు అధికారులు స్వస్తి పలకాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనైనా ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఎమ్మెల్యే ఎలా స్పందిస్తారో చూడాలి మరి?

# అక్రమ నిర్మాణాలకు ఏసిపి దాసోహమా.?

**- స్టేట్లో వ్యాపారాలు, అక్రమ సెల్లార్లు, అక్రమ అంతస్తులు**

**- లంచాలు ఇస్తే అటువైపు కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ యాదవ్**

**- కూల్చివేతలు మరిచిన టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్**

**- మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్లో లంచాలదే రాజ్యం**



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. ఎక్కడపడితే అక్కడ అక్రమ సెల్లార్లు, అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్, ఏసీపి మాత్రం నిమ్మకు నీరెత్త నట్లు వ్యవహరిస్తున్నారు. అందులో భాగంగా రహదారిపై అనుమతులు లేకుండా అక్రమ సెల్లార్ నిర్మాణాలు చేయడం సర్వసాధారణంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు ఇస్తే చాలు ఆ రహదారి పైన సెల్లార్ తో కూడిన అక్రమ నిర్మాణాలు, అక్రమాంతస్తులు దర్జాగా చేసుకోవచ్చు ఎందుకంటే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు లంచాలు ఇచ్చామన్న ధీమతోనే ఈ అవినీతి అక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల తోడు కావడంతో ఇక అక్రమ నిర్మాణాలను ప్రశ్నించే నాధుడే లేకుండా పోయాడు. అనుమతులు రెండంతస్తులకు తీసుకొని అక్రమ అంతస్తులతో నిర్మాణం చేయడం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది. మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పక్కన ఎదురింటి నెంబర్ 8-78 ముందు రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా కమర్షియల్ అపార్ట్మెంట్ లు నిర్మాణం జరుగుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిమ్మకు నీరెక్కనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి అధికారులకు ప్రజాప్రతినిధులకు లంచాల ఎరచూపి అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకొని సెల్లార్లు అక్రమంగా తవ్వుతూ భవనాలు నిర్మించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా టౌన్ ప్లానింగ్ ఏసీబీ శ్రీనివాస్ యాదవ్ కనుసైగల్లో జరుగుతుందని దీనికి సిబ్బంది సహకరించడంతో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ అంతస్తులు కొనసాగుతూనే ఉన్నాయి దీనికంతా కారణం టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అవినీతి లక్ష్యంగా ఏసీపి శ్రీనివాస్ యాదవ్, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ విధులు



మల్కాజిగిరి సర్కి ల్ పరిధిలో అధికారులు సిబ్బంది అక్రమ నిర్మాణాలను, అక్రమ షెడ్లను, అక్రమ అంతస్తులను ప్రోత్సహిస్తున్నారు. పొరపాటున ఏదైనా పత్రికలో కథనం వస్తే ఆగామేఘాల మీద వెళ్లి ఒక చోట రెండు ఇటుకలు తొలగించి చేతులు దులుపుకుంటారు. కూల్చి వేసాం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పూర్తిగా కూల్చివేసి అందులో ఉన్న ఇనుప రాడ్లను గ్యాస్ కట్టారుతో పూర్తిగా కట్ చేయరు ఎందుకంటే ముందుగానే వాళ్లతో అక్రమ ఒప్పందం చేసుకుని లంచాలు తీసుకుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. తిరిగి ఆ అక్రమ నిర్మాణ దారుడు నెల రోజుల్లోనే అక్రమ షెడ్ల నిర్మాణం పూర్తి చేసి డబ్బులు దండుకుంటున్నారు. దీనికి అంతా కారణం టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది లంచాల బుద్ధి అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్ రవి కిరణ్ స్పందించి ఈ అక్రమ, సెల్లార్ నిర్మాణాలను, అక్రమ షెడ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో కూల్చివేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సంజయ్ పార్టీ వీడడంతో
# జగిత్యాలకు శని వదిలింది

**- ఎంగిలిమెతుకుల కోసం సంజయ్ ఎగిరి పోయిండు**

**- కవిత సమా అనేకమంది ఆయనను లీడర్ చేసింద్రు**

**- జీవన్ రెడ్డి కూడా చేరికలను ఆహ్వానించడం లేదు**

**- దమ్ముంటే ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి**

**- గతంలో మేము బాజాప్తా పార్టీని విలీనం చేయించాం**

**- జగిత్యాల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్**



**జగిత్యాల, (ప్రశ్న న్యూస్):** గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డిపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేలమంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్లోకి వెళ్లిండా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జిగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 2014లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు. ÷శివంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలే? ఎవరు పిచ్చి కుక్క? ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ ను కొట్టాలా? రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్నారు. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్ గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్ లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలని అన్నారు. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు.

బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది. 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు? మోదీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమి లో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది. ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే కాదు. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్ లకు కూడా ఎదురుదెబ్బ తగిలిందన్నారు. 20 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు. వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు. జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉంది. జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారు. కుండ పగిలితే పగిలింది. కానీ కుక్క బుద్ధి తెలిసిందన్నట్లుగా మీ ఎమ్మెల్యే బుద్ధి తెలిసింది' అని కేటీఆర్ మాట్లాడారు.

# పొత్తులను అపహాస్యం చేసి.. ఇప్పుడు అదే ఆధారం

**- మోడీ పాలనలో అయోధ్య మొదలు అన్నీ లీకులే**

**- నీట్, నీట్ యూజిసి పరీక్షలన్నీ లీకులే**

**- రాజ్యసభలో విమర్శలు గుప్పించిన ఖర్గే**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ ఒకప్పుడు పొత్తులను అపహాస్యం చేశారని, ఇప్పుడు అదే పొత్తులపైనే ఆధారపడ్డారని ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలంటించారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. మోడీ సినిమాలో అన్ని లీకేజీలే ఉన్నాయని, నీట్ యూజీ లీక్ చేశారని, నీట్ పిజి రద్దు చేశారని, అయోధ్య రామాలయం పైకప్పు నుంచి వర్షపు నీరు లీక్ అయ్యిందని దుయ్యబట్టారు. ఏటా 20 లక్షల ఉద్యోగాల మాట హామీ ఏమైందని, మోడీ ఎన్నికల ప్రచారంలో అబద్దాలు చెప్పడంతో పాటు కుల, మత, భాషా పరంగా ప్రజలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు 200కు పైగా ప్రసంగాలు ఇచ్చారని, మోడీ 117 ఎన్నికల ప్రచార సభలపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశామని, కానీ ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

పార్లమెంటు ఎన్నికల ముందు విపక్షాల అకౌంట్లు ఫ్రీజ్ చేశారని, విపక్షాల ప్రచారాన్ని ఎన్నో రకాలుగా అడ్డుకున్నారని, విపక్షాలను అణగదొక్కడం మోడీకి అలవాటుగా మారిందని ఖర్గే మండిపడ్డారు. చందా దేవో? దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిని ఇష్టం వచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాలు పడగొట్టడం నేతలను కొనడం కామన్గా మారిందని, ప్రభుత్వాలను పడగొట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం కాదా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా, మణిపూర్లలో ప్రభుత్వాలను పడగొట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ను అక్రమంగా అరెస్ట్ చేశారని, కేజీవ్రాల్కు ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేశారని, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ను అక్రమంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588